క్లుప్తంగా

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవిశంకర్

కొడిమ్యాల: రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని, రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి భరోసాగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని నమిలికొండలో మల్యాల పర్శయ్య, పూడూరు బీజేపీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ తల్లి బక్కశెట్టి లక్ష్మి అనే రైతులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. కాగా వారి కుటుంబాలకు ఇంటికి వెళ్లి రూ.10లక్షల విలువ గల రైతుబీమా ప్రొసీడింగ్‌లు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు పండించిన పంటను వారి ఊరిలోనే ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.

చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలి


విద్యార్థుల నృత్యాలు

జగిత్యాల: ప్రతీ విద్యార్థి చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో రూట్స్ పరివార్ ఉత్సవ్ పాఠశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జిల్లా సంక్షేమాధికారి బోనగిరి నరేశ్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆస్తిపన్ను చెల్లించాలి


ఆస్తిపన్ను చెల్లిస్తున్న కమిషనర్ నరేశ్

జగిత్యాల: ప్రతిఒక్కరూ ఆస్తిపన్ను చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ నరేశ్ కోరారు. ఈ మేరకు సోమవారం వారి ఇంటికి సంబంధించిన ఆస్తిపన్ను చెల్లించారు. ఆయన మాట్లాడుతూ అందరూ ఆస్తిపన్ను చెల్లిస్తే పట్టణం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన వెంట ఆర్వో ప్రసాద్ ఉన్నారు.

నంచర్లలో హనుమాన్ శోభాయాత్ర


శోభాయాత్రలో భక్తులు

పెగడపల్లి: మండలంలోని నంచర్ల గ్రామంలో శ్రీసీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఐదురోజులుగా వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న యువకులు

కథలాపూర్: మండలకేంద్రంలోని చౌరాస్తాలో కసిరి అడ్డా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని యువకులు సోమవారం ప్రారంభించారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న గ్రామస్తులు

మల్లాపూర్: మండలంలోని కొత్తదాంరాజుపల్లి గ్రామస్తులు సోమవారం బాధిత నిరుపేద కుటుంబానికి రూ.16వేలు అందించారు. గ్రామానికి చెందిన కాసర్ల రాజిరెడ్డి దుబాయిలో గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఈ మేరకు బాధిత కుటుంబానికి సాయం అందించినట్లు గ్రామస్తులు తెలిపారు. నాయకులు కాటిపెల్లి ఆదిరెడ్డి, పెద్దిరెడ్డి గంగాధర్, బద్దం జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రమకు తగ్గ ఫలితం దక్కేనా?

- పల్లెల్లో జోరుగా తునికాకు సేకరణ
- ప్రైవేటు ఏజెంట్లు కొనడంతో నష్టపోతున్న కూలీలు
- ప్రభుత్వమే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి


సేకరించిన ఆకులను కట్టలుగా కడుతున్న మహిళలు

సారంగాపూర్: తునికాకు సేకరిస్తున్న పేద ప్రజలకు శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదు. అటవీప్రాంతాలు కలిగి ఉన్న గ్రామాల్లో వేసవిలో మార్చి నుంచి మే వరకు తునికాకు సేకరించి పల్లె జనం ఉపాధి పొందుతారు. అయితే తాము చేసిన పనికి తగిన విధంగా కూలీ గిట్టుబాటు కావడం లేదని వారు అభిప్రాయపడుతున్నారు.

సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో జోరుగా తునికాకు సేకరణ..

సారంగాపూర్ మండలంలోని 18 గ్రామాలు, బీర్‌పూర్ మండలంలోని 15 గ్రామాలను ఆనుకుని విస్తారంగా అటవీప్రాంతం ఉంది. అడవుల్లో తునికి చెట్లు విరివిగా ఉండడంతో వేసవిలో ఆయా గ్రామాల్లోని ప్రజలు అందుబాటులో ఉన్న చోట తునికాకు సేకరణ చేసి ఉపాధి పొందుతున్నారు. అయితే వారి శ్రమకు తగిన ఫలితం రాకపోయినప్పటికీ.. వేరే పనిలేకపోవడంతో విధిగా ఆకు సేకరణ చేసుకోవాల్సి వస్తోంది. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఇంట్లోని వారంతా కలిసి ఉదయం 5 గంటలకే అడవుల్లోకి చేరుకుంటారు. అడవుల్లో ఒకరికి ఒకరు ఆసరాగా ఉండేందుకు ఆడ, మగ అనే తేడా లేకుండా గుంపులు గుంపులుగా వెళ్లి ఆకు సేకరిస్తారు. ఉదయం 9 గంటల వరకు తునికి చెట్ల నుంచి ఆకు సేకరించి ఒక బట్టలో పెద్ద మూటగా కట్టుకుని మొత్తం ఆకుతో ఇంటికి తిరుగు ప్రయాణం అవుతారు. అందరూ కలిసి ఒకచోట చేరి నాణ్యమైన 50 ఆకులను కలిపి ఒక కట్టగా కడతారు.

వారంపాటు ఎండబెడుతారు..

కట్టలను వారంరోజుల పాటు ఎండలో ఆరబెట్టి నిల్వ చేస్తారు. బీడి కంపెనీ ఏజెంట్లు వచ్చినప్పుడు కట్టకు రూ.5 చొప్పున చెల్లించి, కూలీల నుంచి ఆకులను తీసుకెళ్తుంటారు. కొన్నిసార్లు బీడీలు చుట్టే వారు కూడా నేరుగా కట్టలను కొనుగోలు చేసి తీసుకువెళ్తారు.

ప్రభుత్వం కొనుగోలు చేస్తేనే లాభం..

అటవీశాఖ ద్వారా తునికాకు సేకరణ జరిగినప్పుడు తమకు ఎలాంటి ఇబ్బంది లేకుండా లాభసాటిగా ఉండేదని గ్రామీణ ప్రాంత ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. తునికాకు సేకరణ గడిచిన పదేళ్ల నుంచి అటవీశాఖ చేపట్టకపోవడంతో నేరుగా బీడీ కంపెనీ ఏజెంట్లకు, బీడీలు చుట్టేవారికి తాము సేకరించిన కట్టలు కట్టిన ఆకును అమ్ముకోవడంతో పెద్దగా లాభం ఉండడం లేదని వాపోతున్నారు. రోజూ ఒకరికి రూ.100 నుంచి రూ.150 కూలీ పడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అటవీశాఖ ద్వారా లేదా, ఉపాధిహామీ, సెర్ప్ ద్వారా ఆకు సేకరణ చేస్తే తమకు గిట్టుబాటు అవుతుందని మహిళలు అభిప్రాయ పడుతున్నారు.

రూ.150 కూడా రావడం లేదు



తునికాకు సేకరించడానికి ఉదయం 5 గంటలకే అడవికి వెళ్తున్నాం. కనీసం రోజూ రూ.300 వచ్చినా బాగుండేది. రోజూ రూ.150 కూడా రావడం లేదు. భారీ వర్షాల కారణంగా చెట్లు దెబ్బతిని ఆకు దొరకడం లేదు. రోజంతా కలిపి రూ.120 దాటడం లేదు. సర్కారు వాళ్లే ఆకు తీసుకుంటే మాకు న్యాయం జరుగుతుంది.

– మండుల లక్ష్మి, సారంగాపూర్

ఉన్నతాధికారులకు నివేదిస్తాం



చాలా ఏళ్ల నుంచి అటవీశాఖ పరిధిలో తునికాకు సేకరణ చేపట్టడం లేదు. దీనికి పలు సాంకేతిక కారణాలు ఉన్నాయి. ప్రస్తుతం భద్రాచలం ప్రాంతంలోని అటవీశాఖ పరిధిలో మాత్రమే తునికి ఆకు సేకరణ జరుగుతోంది. ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

– మహేశ్, సెక్షన్ అధికారి, అటవీశాఖ, సారంగాపూర్

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే ‘మీరు నేను’


మీరునేను కార్యక్రమంలో డప్పు కొడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

రాయికల్: ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే ‘మీరునేను’ కార్యక్రమం చేపట్టామని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం రాత్రి రాయికల్ మండలం అల్లీపూర్‌లో మీరునేను కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలు ఇంటింటికీ చేరుతున్నాయని పేర్కొన్నారు. ఎంపీటీసీ మోర విజయలక్ష్మి, సింగిల్‌విండో చైర్మన్ రాజలింగం పాల్గొన్నారు.

ఎంపీ అర్వింద్ జగిత్యాలకు ఏంచేశారో చెప్పాలి?

జగిత్యాల: వేధింపులకు గురిచేసే నైజాం బీజేపీదేనని, ఎంపీ అర్వింద్ జగిత్యాలకు ఏం చేశారో చెప్పాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. బీజేపీ నాయకుడు పన్నాల తిరుపతిరెడ్డిపై అక్రమ కేసులు పెట్టించానని తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థికి అభినందనలు

జగిత్యాల: పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాలలో వంశీకృష్ణ అనే విద్యార్థి 9ఏ క్రికెట్ క్లబ్ తరఫున ఏప్రిల్ చివరి వారంలో బ్యాంకాక్‌లో జరిగే ఇంటర్నేషనల్ క్లబ్ క్రికెట్‌లో ఆడే అవకాశం దక్కింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ వంశీకృష్ణను అభినందించారు. కరస్పాండెంట్ నరేశ్ ఉన్నారు.

కొమురయ్య ఆశయ సాధనకు సీఎం కృషి

జగిత్యాల: తెలంగాణ సాధయు పోరాట వీరుడు కొమురయ్య ఆశయ సాధనకు సీఎం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కౌన్సిలర్ అనిల్, హెచ్‌సీఏ జిల్లా సభ్యుడు సురేశ్, రాయమల్లు, పుల్లయ్య పాల్గొన్నారు.

హనుమాన్ దీక్షాపరులకు ఎమ్మెల్యే భిక్ష

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం ధరూర్‌లోని హనుమాన్ దీక్షాపరులకు ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ దామోదర్‌రావు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ శీలం సురేందర్, సర్పంచ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీరు అందించడమే ధ్యేయం

జగిత్యాలరూరల్: ఇంటింటికీ తాగునీరు అందించడమే ధ్యేయమని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం జగిత్యాలరూరల్ మండలం నర్సింగాపూర్ శివారులోని డబుల్‌బెడ్ రూం ఇళ్లకు మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం రూ.3లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఎంపీపీ రాజేంద్రప్రసాద్, సర్పంచ్ సరోజన, ఎంపీటీసీ మహేశ్, జిల్లా హెచ్‌సీఏ మెంబర్ దావ సురేశ్, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ సురేందర్, నాయకులు నరేశ్, లక్ష్మణ్, ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, డీఈ జలేందర్‌రెడ్డి, ఎంపీవో రవిబాబు పాల్గొన్నారు.

ముగిసిన పోషణ పక్షోత్సవాలు


పిల్లలకు సర్టిఫికెట్ అందిస్తున్న ఎంపీపీ, సీడీపీవో

మల్యాల: మండలంలోని పలు గ్రామాల్లో పోషణ పక్షోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం సీడీపీవో నర్సింగరాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ పోషకాహారంపై అవగాహన కల్పించారు.

పెగడపల్లి: మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాల్లో చిరుధాన్యాల్లో ఉండే పోషక విలువలపై వివరించారు.

కథలాపూర్: మండలంలోని తక్కళ్లపల్లి, చింతకుంట గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు.

రాయికల్: మండలంలోని ఒడ్డెలింగాపూర్‌లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. సీడీపీవో వీరలక్ష్మి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦కంటివెలుగును వినియోగించుకోవాలి

కోరుట్లరూరల్: కంటివెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఎంపీపీ తోట నారాయణ కోరారు. ఈ మేరకు మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో సోమవారం కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. సర్పంచ్ గుగ్గిళ్ల తుక్కారాం గౌడ్, ఎంపీటీసీ గుగ్గిళ్ల ప్రియాంక పాల్గొన్నారు.

✦ఆలయంలో ప్రత్యేక పూజలు

మల్లాపూర్: మండల కేంద్రంలోని శ్రీకనక సోమేశ్వర స్వామిని దర్శించుకునేందుకు మల్లాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలు, మండలాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రభాకర్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

✦ప్రజావాణికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదు

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి కొందరు అధికారులు గైర్హాజరయ్యారు. ప్రజావాణికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదని తహసీల్దార్ మహేశ్వర్ తెలిపారు. తహసీల్దార్ మహేశ్వర్‌తో పాటు ఎంపీడీవో ప్రభు, భగీరథ ఏఈ మల్లేశ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్, ఏఈవో రవళిక, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రతిభ, సీఏ సురేఖ, ఎంఈవో కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ అశోక్ పాల్గొన్నారు.

✦వైభవంగా శివపార్వతుల కల్యాణం

కథలాపూర్: మండలంలోని సిరికొండలో మహాదేవ స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం సోమవారం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై శివపార్వతుల కల్యాణం జరిపించారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.

✦సీపీఆర్‌పై అవగాహన

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యాధికారి ఎల్లాల అంజిత్‌రెడ్డి సోమవారం ఏఎన్ఎంలకు, ఆశావర్కర్లకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు.

✦ఫ్లెక్సీల తొలగింపు

ఇబ్రహీంపట్నం: సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మండలకేంద్రంలోని న్యూ బస్టాండ్, ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి ఫ్లెక్సీలు కట్టారు. ‘నెలకు రూ.3016 నిరుద్యోగ భృతి.. ఇదిగో సీఎంగారు మాట ఇస్తే తల నరుక్కుంటాడు గానీ, ఇచ్చిన మాట తప్పడు, పేదలకు ఇదిగో డబుల్ బెడ్రూం ఇళ్లు’ అంటూ ఫ్లెక్సీలు పెట్టడంతో సోమవారం పంచాయతీ సిబ్బందితో వాటిని తొలగించారు.

✦ఉపాధిహామీ కూలీలకు పని కల్పించాలి

జగిత్యాలరూరల్: గ్రామాల్లోని ఉపాధి కూలీలకు నిత్యం పని కల్పించాలని ఎంపీడీవో రాజేశ్వరి ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీవో రవిబాబు, సూపరింటెండెంట్ గంగాధర్, ఏపీవో గంగలక్ష్మణ్ పాల్గొన్నారు.

✦ఆస్తిపన్ను రాయితీని వినియోగించుకోవాలి

రాయికల్: రాయికల్ మున్సిపల్‌లో 2023–24కి గాను ఆస్తిపన్నుపై ప్రభుత్వం 5శాతం రాయితీ కల్పిస్తోందని మున్సిపల్ కమిషనర్ సంతోష్‌కుమార్ తెలిపారు. ఈనెల 30 వరకు ఆస్తిపన్ను చెల్లించేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఛత్రపతి శివాజీ వర్ధంతి


నివాళి అర్పిస్తున్న ఎంపీపీ నారాయణ

కోరుట్లరూరల్: మండలంలోని వెంకటాపూర్‌లో సోమవారం ఛత్రపతి శివాజీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తోట నారాయణ ఛత్రపతి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సర్పంచ్ తోట శారద–లింగారెడ్డి, శివాజీ యూత్ అధ్యక్షుడు తోట సుధీర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బాస గంగారెడ్డి పాల్గొన్నారు.

వేములకుర్తిలో..

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తిలో సోమవారం శివాజీ వర్ధంతి నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆఫీస్‌లో ఉన్న శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు సత్యం, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ నాంపెల్లి వెంకటాద్రి, వార్డుసభ్యులు ముత్యం, మల్లేశ్, రాజిరెడ్డి, నర్సయ్య, రవితేజ, కైలాష్, శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా వీరహనుమాన్ విజయయాత్ర


శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాలటౌన్: జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వీరహనుమాన్ విజయ యాత్ర శోభాయమానంగా సాగింది. పట్టణం మంచినీళ్ల బావి వద్ద నుంచి ప్రారంభమైన శోభాయాత్ర పట్టణ ప్రధాన వీధుల గుండా వేడుకగా సాగింది. శోభాయాత్రలో శ్రీపీఠం వ్యవస్థాపకుడు స్వామి పరిపూర్ణానంద, ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముదుగంటి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి: నియోజకవర్గంలో సంక్షేమ పథకాల మంజూరులో ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని వెంకట్‌రెడ్డి గార్డెన్‌లో సోమవారం బీఆర్ఎస్ పట్టణ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఇందులో ఎమ్మెల్యే మాట్లాడారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని, ఈ విషయంలో ఎవరికీ డబ్బులు ఇవ్వొద్దన్నారు. పట్టణ పరిధిలో ప్రభుత్వం 11,100 మందికి ప్రతినెలా పెన్షన్లు అందిస్తోందన్నారు. సొంత స్థలాల్లో ఇంటి నిర్మాణం చేపట్టే పేదలకు ప్రభుత్వం రూ.3లక్షల సాయం చేయాలని నిర్ణయించిందని, తొలి విడతగా పట్టణానికి 400 మందికి ఇస్తామని తెలిపారు. అంతకుముందు పట్టణానికి చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరం ప్రారంభం

మెట్‌పల్లి: పట్టణంలోని 21వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. చైర్‌పర్సన్ రాణవేని సుజాత, కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, కౌన్సిలర్ భీమనాతి భవాని ఉన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు చేయూత

కోరుట్లరూరల్: మహిళల ఆర్థిక స్వావలంబనకు తమ ప్రభుత్వం చేయూత అందిస్తోందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని కటుకం సంఘయ్య ఫంక్షన్ హాల్‌లో సోమవారం జిల్లా షెడ్యూలు కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 70 మంది మహిళలకు కుట్టు మిషన్లు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. డీఆర్‌డీఏ లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బలిజ పద్మ–రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన శ్రీరామాలయం జాతర ఉత్సవాలు


రథోత్సవానికి తరలివచ్చిన భక్తులు

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కొల్వాయి శ్రీరామాలయం జాతర ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం 6గంటలకు స్వామివారి రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల కోలాహలం మధ్య రథాన్ని లాగారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన రథోత్సవానికి బీర్‌పూర్, సారంగాపూర్ మండలాలతో పాటు, మంచిర్యాల జిల్లా జన్నారం మండలం నుంచి భక్తులు తరలివచ్చారు.

సాయుధ పోరాట రైతాంగ వీరుడు దొడ్డి కొమురయ్య


గొల్లపల్లిలో నివాళి అర్పిస్తున్న నాయకులు


కథలాపూర్: కురుమ సంఘం ఆధ్వర్యంలో..

గొల్లపల్లి: తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని వైస్ ఎంపీపీ ఆవుల సత్తయ్య అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

కురుమ సంఘం ఆధ్వర్యంలో..

కథలాపూర్: మండలంలోని చింతకుంటలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జెడ్పీటీసీ నాగం భూమయ్య, ఉపసర్పంచ్ లోక నర్సారెడ్డి, కురుమ సంఘం ప్రతినిధులు ఆరె గంగరాజం, బీరమల్లేశం, అట్టెం గంగారాం, మల్లేశం, మల్లయ్య, గంగరాజం పాల్గొన్నారు.

ప్రశాంతంగా ‘పది’ పరీక్షలు ప్రారంభం


ఇబ్రహీంపట్నం: తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు


మల్లాపూర్: పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

కోరుట్లరూరల్: పట్టణంతో పాటు మండలంలో పదో తరగతి పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కోరుట్లలోని పరీక్షా కేంద్రాల్లో 1451 మంది విద్యార్థులకు నలుగురు గైర్హాజరైనట్లు ఎంఈవో గంగుల నరేశం వెల్లడించారు.

పెగడపల్లి: మండలంలో మొత్తం 245 మంది విద్యార్థులకు ఒకరు గైర్హాజరయ్యారు.

కథలాపూర్: కథలాపూర్ మోడల్‌స్కూల్ పరీక్ష కేంద్రంలో 304 మంది విద్యార్థులకు గాను 304 మంది, అంబారిపేట జెడ్పీ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో 79 మందికి గాను 79 మంది, గంభీర్‌పూర్ పరీక్ష కేంద్రంలో 72 మందికి గాను 72 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు వెల్లడించారు.

జగిత్యాలరూరల్: జగిత్యాలరూరల్ మండలంలో విద్యార్థులు అందరూ పరీక్షకు హాజరయ్యారు.

మల్యాల: మండలంలో 498 మంది విద్యార్థులకు ఒకరు గైర్హాజరయ్యారు.

ధర్మపురి: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 176 మందికి 176 మంది, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 174 మందికి 173 మంది, శ్రీచైతన్య భారతి విద్యానికేతన్‌లో 103కి 103 మంది, మగ్గిడి మోడల్ స్కూల్‌లో 243 మందికి 243 మంది పరీక్ష రాసినట్లు ఎంఈవో భూమయ్య తెలిపారు.

గొల్లపల్లి: మండలంలో మొత్తం 310 మంది విద్యార్థులకు 310 మంది పరీక్ష రాశారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని పరీక్షా కేంద్రాల్లో వందశాతం హాజరైనట్లు సీఎస్‌సీలు మహేశ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు.

బుగ్గారం: మండలంలో 107 మంది విద్యార్థులకు అందరూ పరీక్షకు హాజరయ్యారు.

మల్లాపూర్: మండలంలోని అన్ని పరీక్ష కేంద్రాల్లో 465 మంది విద్యార్థులకు 465 మంది హాజరయ్యారు.

రాయికల్: రాయికల్ మండలంలో 389 మందికి 389 మంది పరీక్ష రాసినట్లు ఎంఈవో గంగాధర్ తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న రేకుర్తి వైద్యులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరానికి స్పందన లభించింది. ముందుగా లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ కోట గంగజీవన్, అధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. 275 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 90 మందికి ఆపరేషన్ అవసరం కాగా మొదటి విడతగా 45 మందిని ప్రత్యేక బస్సులో రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. సర్పంచ్ దొంతుల శ్యామల, ఎంపీటీసీ పానకంటి వెంకటి, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ గంగాజీవన్, ఉప సర్పంచ్ మంగిలిపెల్లి లక్ష్మణ్, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అలిశెట్టి మోహన్, కోశాధికారి గూడ ముత్యంరెడ్డి, జాయింట్ సెక్రటరీ ఆరె రమేశ్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు నేమూరి సత్యనారాయణ పాల్గొన్నారు.